




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

**పరేంగితజ్ఞ** :-

అనగా ఎదుటివారి జ్ఞానాన్ని గ్రహించగలగడం. మీరు మీ లోపలకి ఎంత లోతుగా వెళతారో, అంతే లోతుగా ఎదుటివారి జ్ఞానాన్ని గ్రహించగలుగుతారు.

◆ జ్ఞాన ప్రసూనాంబిక జ్ఞానమును మననం చేసుకుంటూ ఉంటుంది.

అది లోకంలో సద్గురు ప్రవచనం గా ప్రకటనమౌతూ ఉంటుంది.

అంతేగాని గురువుకు లోకానికి బోధించాలనే సంకల్పం ఏమి ఉండదు.

◆ చరిత్ర ఉండేది మనుషులకే కాదు., అగ్గిపుల్లకు కూడా చరిత్ర ఉంటుంది.

అందరి, అన్ని చరిత్రలు కలిపితే అదే “**దేవుని చరిత్ర**”.

దేవునికంటూ ప్రత్యేకంగా చరిత్ర ఉండదు.

◆ ఉన్నది ఒకే వస్తువు

అది అనుభవంలోకి రానంత వరకూ '**ప్రపంచం**' గా ఉంటుంది.

అనుభవంలోకి వస్తే '**శక్తి**' గా ఉంటుంది.

**దహ్యాతే ఇతి దేహః**

దహింప పడేది గనుక దీనిని దేహం అన్నారు. జీవించి ఉన్నప్పుడే తాపత్రయాలు అనే అగ్నిచేత నిరంతరం దహింప బడుతూ ఉండేదే ఈ దేహం.